# సూర్యతేజ కళాశాలలో విద్యార్థిని లైంగిక వేధింపుల ఘటన : YSRCP విద్యార్థి విభాగం ఖండన

**-బాధితురాలికి ?20 లక్షల పరిహారం చెల్లించాలి**
**-యాజమాన్యంపై చర్యలు, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్**



**పలాస-కాశీబుగ్గ, ఆగస్టు 01 :** పలాస–కాశీబుగ్గ పురపాలక పరిధిలోని సూర్యతేజ ప్రైవేట్ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సాయి కిరణ్ అనే వ్యక్తి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గ విద్యార్థి విభాగం తీవ్రంగా ఖండించింది. పలాస నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బమ్మిడి సంతోష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యను అందించాల్సిన విద్యాసంస్థల్లో విద్యార్థినులకు కనీస భద్రత కల్పించడంలో కళాశాల యాజమాన్యం విఫలమైందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఫీజులు చెల్లించి కళాశాలలకు పంపుతున్నారని, అలాంటి చోట్ల భద్రతా లోపాలు ఉండటం సరికాదని పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే కళాశాల యాజమాన్యం బాధ్యతాయుతంగా స్పందించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు తీసుకోలేదని బమ్మిడి సంతోష్ కుమార్ ఆరోపించారు. విద్యార్థినుల భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కళాశాలల్లో సీసీ కెమెరాలు, మహిళా సిబ్బంది, గ్రీవెన్స్ సెల్ వంటి కనీస ఏర్పాట్లు తప్పనిసరి అని ఆయన అన్నారు. వాటిని అమలు చేయని విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి నిందితుడైన సాయి కిరణ్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన పలాస పోలీసు యంత్రాంగాన్ని"హ=జ్రూ విద్యార్థి విభాగం అభినందించింది. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసులు వేగంగా వ్యవహరించారని తెలిపారు. అదే సమయంలో ఈ ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్య పాత్రపై కూడా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రతకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, వాటిని ఉల్లంఘించే కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో బాధితురాలి కుటుంబానికి సూర్యతేజ కళాశాల యాజమాన్యం వెంటనే ?20 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని "హ=జ్రూ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. కళాశాలలో జరుగుతున్న అంశాలపై సరైన పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరింది. రిమాండ్‌లో ఉన్న నిందితుడు సాయి కిరణ్ పై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి త్వరితగతిన విచారణ పూర్తి చేసి శిక్ష పడేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. అలాగే మహిళా విద్యార్థుల భద్రత విషయంలో విఫలమైన సూర్యతేజ కళాశాల గుర్తింపును రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సమీక్షించాలని కోరింది."విద్యార్థినుల భద్రతకు భంగం కలిగించే ఏ సంఘటనైనా "హ=జ్రూ తీవ్రంగా పరిగణిస్తుంది. బాధితురాలికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని బమ్మిడి సంతోష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పలాస నియోజకవర్గంలోని అన్ని కళాశాలల్లో విద్యార్థినుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ విషయంలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

# ఆక్సిడెంట్ లో మృతి చెందిన దుబ్బ దానయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురి

**- బాధిత కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం**



**పలాస, ఆగస్టు 1** ఇటీవల పలాస పట్టణంలో జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో మరణించిన దుబ్బ దానయ్య గారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురి గారు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా దానయ్య కుటుంబానికి తన సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్సీ గారు, వారి దుఃఖంలో తాము భాగమని అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే సమయంలో తక్షణ సహాయంగా 20,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున అందాల్సిన నష్టపరిహారం, ఇతర సహాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురి గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. దువ్వాడ జీవితేశ్వరరావు గారు, సాసుమాను లోకేష్ గారు, బద్రి సీతమ్మ గారు, పప్పల రమేష్ గారు, చెల్లయ్య గారు, కొత్తకోట శ్రీను గారు, పేడాడ హేమసుందర్ గారు, పేడాడ రమేష్ గారు, తాడి చంద్రరావు గారు, తమిరి బలరాం గారు, సైలాడ లావన్న గారు, కోనారి రామారావు గారు, మురళీ గారు, లక్ష్మణ గారు, కృష్ణమూర్తి గారు, తిరుపతి గారు, బాలరాజు గారు తదితరులు పాల్గొన్నారు.

# పలాస నియోజకవర్గ రోడ్లు, వంతెనలకు నిధులు ఇవ్వాలి


**- మంత్రి బి.సి. జనార్ధనరెడ్డిని కలిసి కోరిన జనసేన ఇంచార్జ్ డా. వేగులాడ దుర్గారావు**



**పలాస:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధనరెడ్డిలిని పలాస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ లిడా. వేగులాడ దుర్గారావు శుక్రవారం కలిసి పలాస నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి వినతిపత్రం అందజేస్తూ, పలాస నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు, వంతెనల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా 6 పనులకు నిధులు కోరారు. నువ్వుల రేవు – మంచినీళ్ళపేట మత్స్యకార గ్రామాల మధ్య ఉప్పుటేరుపై నిర్మించిన వంతెనకు అప్రోచ్ రోడ్డు పూర్తి కాకపోవడంతో దాదాపు 20 గ్రామాల ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని చెప్పారు. అనుసంధాన రోడ్డు నిర్మాణానికి 100 గృహాలను తొలగించి పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పలాస మండలం బ్రాహ్మణతర్ల వద్ద వరహాల గడ్డపై 50 ఏళ్ల క్రితం నిర్మించిన కాజ్ వే శిధిలావస్థకు చేరిందని, దాని స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు. కంబిరిగాం వద్ద కాజ్ వే కొద్దిపాటి వరదకే మునిగిపోతుండటంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని, ఇక్కడ వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బెల్లుపటియా వద్ద చీపి గెడ్డపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు. ఈ ఆరు రోడ్లు, వంతెనల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారుమంత్రి బి.సి. జనార్ధనరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పలాస నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని, అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారని డా. వేగులాడ దుర్గారావు తెలిపారు.

# "పత్రిక అంటే ప్రజల కళ్లు, చెవులు, గొంతుక"

**- తెలుగు పత్రికారంగపు కురువృద్ధుడు ఏ.బి.కె. ప్రసాద్ 91వ జన్మదినం**
**- ప్రముఖ విలేకరి తలగాపు వెంకటరమణ తో నవతరం దినపత్రిక ప్రత్యేక ఇంటర్వ్యూ**



**పలాస, ఆగస్టు 1**
"అక్షరమే ఆయుధం... దాన్ని సమాజ మార్పు కోసం వాడాలి"
"విలేకరి కలం అమ్ముడుపోకూడదు"
"64 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం... అన్ని పత్రికలకు సంపాదకుడు"
"తెలుగుకు ప్రాచీన హోదా సాధకుడు"
"విలేకరి విద్యాలయం... వేలాది మంది శిష్యులు"

తెలుగు పత్రికారంగంలో 64 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం. విశాలాంధ్ర నుంచి వార్త వరకు తెలుగులోని అన్ని ప్రధాన దినపత్రికలకు సంపాదకుడిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. వేలాది మంది విలేకరులకు గురువు. 2004–2009 మధ్య ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా తెలుగు భాషకు ప్రాచీన హోదా సాధనలో కీలక పాత్ర. 1935 ఆగస్టు 1న కృష్ణా జిల్లా ఉయ్యూరులో జన్మించిన అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్ గారు నేడు 91వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు.

ప్రశ్న: జర్నలిజం అంటే మీ దృష్టిలో ఏమిటి?
జవాబు: "పత్రిక అంటే ప్రజల కళ్లు, చెవులు, గొంతుక. అది నిజాన్ని దాచదు, అబద్ధాన్ని భయపడదు" అని ఏ.బి.కె. గారు ఎప్పుడూ చెప్పేవారు. జర్నలిజం అంటే అధికారానికి అద్దం పట్టడం, అణగారిన వర్గాల గొంతుకగా ఉండడం.

ప్రశ్న: ఏ.బి.కె. ప్రసాద్ గారి 91వ జన్మదినం సందర్భంగా మీ అభిప్రాయం ఏంటి?
జవాబు: ఏ.బి.కె. అంటే ఒక యుగం, ఒక ఉద్యమం, ఒక విద్యాలయం. 1935 ఆగస్టు 1న కృష్ణా జిల్లా ఉయ్యూరులో జన్మించారు. తల్లి చంద్రావతమ్మ, తండ్రి బుచ్చివీరయ్య. స్వస్థలం ఉప్పలూరు. సామాన్య నేపథ్యం నుంచి వచ్చి తెలుగు పత్రికారంగాన్ని శాసించారు.

ప్రశ్న: ఆయన బాల్యం, చదువు గురించి చెప్పగలరా?
జవాబు: సామాన్య రైతు కుటుంబం. చదువును మధ్యలో ఆపినా అక్షరంపై ఉన్న మమకారం ఆయన్ని ఆపలేదు. నాగపూర్‌లో పట్టభద్రుల తరగతి చదువుతున్నప్పుడే -విశాలాంధ్ర-కు విలేకరిగా పనిచేశారు. అక్కడి తెలుగు సంఘాల కార్యక్రమాలు రాస్తూ భాషపై పట్టు సాధించారు.

ప్రశ్న: ఆయన విలేకరి ప్రయాణం ఎలా మొదలైంది?
జవాబు: 1958లో విజయవాడ విశాలాంధ్ర దినపత్రికలో ఉప సంపాదకుడిగా మొదలైంది. అక్కడి నుంచి ఆయన ప్రయాణం ఆగలేదు. ప్రతి పత్రికలో కొత్త ఒరవడి సృష్టించారు.

ప్రశ్న: ఏ.బి.కె. గారు ఏయే పత్రికల్లో పనిచేశారు?
జవాబు: విశాలాంధ్ర, ఆంధ్రపత్రిక, సాక్షి, ఈనాడు, ఉదయం, వార్త – తెలుగులోని అన్ని ప్రధాన దినపత్రికలకు సంపాదకుడిగా పనిచేశారు. ఇది ఒక రికార్డు. వార్త దినపత్రిక విజయవాడ, వైజాగ్ సంచికలకు మొదటి సంపాదకుడు ఆయనే. ఏ పత్రికకు వెళ్లినా ఆ పత్రిక రూపురేఖలే మారిపోయేవి. తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా దినపత్రిక పెట్టాలనుకుంటే మొదటి పిలుపు -ఏబీకే-కే వెళ్లేది. 64 ఏళ్ల సుదీర్ఘ సేవ. విలేకరి రంగంపై పలు పుస్తకాలు రచించారు.


ప్రశ్న: "విలేకరి విద్యాలయం" అని ఎందుకు అంటారు?
జవాబు: ఆయన దగ్గర వేలాది మంది విలేకరులు తయారయ్యారు. ఆయన కూర్చున్న చోటే ఒక పత్రికా పీఠం ఉండేది. "విలేకరులను – సంపాదకులను" తయారు చేయాలన్నదే ఆయన తపన. ఈరోజు తెలుగు మాధ్యమాల్లో ముఖ్య స్థానాల్లో ఉన్న చాలా మంది ఏ.బి.కె. శిష్యులే. ఆయనకు నెలకు లక్షల రూపాయల ఆహ్వానాలు వచ్చినా, తాను నమ్మిన విలువలకు రాజీపడలేదు. "నేను నమ్మిన విలువలకు రాజీపడలేదు" అని ఆయన చెప్పేవారు.

ప్రశ్న: జర్నలిజంలో నిబద్ధత గురించి ఆయన ఏమనేవారు?
జవాబు: "అక్షరమే ఆయుధం. దాన్ని సమాజ మార్పు కోసం వాడాలి. విలేకరి కలం అమ్ముడుపోకూడదు" అనేది ఆయన సూత్రం. వార్తను వార్తగానే రాయాలి, ప్రచారంగా కాదు అని చెప్పేవారు. నిజాన్ని రాయడానికి భయపడవద్దు అనేవారు.

ప్రశ్న: ఆయన రచనా శైలి ఎలా ఉంటుంది?
జవాబు: ఏ.బి.కె. గారు రాసేది వార్త కాదు, అది సాహిత్యం. ఆయన వచనానికి అందం, పరిపక్వత, పరిమళం ఉంటాయి. ఒక్కో సంపాదకీయం ఒక కావ్యం లాగా ఉంటుంది. నిశిత బుద్ధి, సముద్రమంత గాంభీర్యం, భావ విశాలత ఆయన రచనల్లో కనిపిస్తాయి. "కొత్త పత్రికలకు పురుడు పోయడం, కొత్త ఆలోచనలకు వేదికనివ్వడం, అక్షరాన్ని ఆయుధంగా చేసుకోవడం ఏ.బి.కె. విలక్షణత. విషయం, రూపం కలిపిన మేలిమి కలయికలు, విజ్ఞాన పెట్టెలు ఆయన సంపాదకీయాలు" అని పెద్దలు అంటారు.

ప్రశ్న: ఆయన రాసిన పుస్తకాలు ఏమైనా ఉన్నాయా?
జవాబు: విలేకరి రంగంపై అనేక పుస్తకాలు రాశారు. విలేకరికి ఉండాల్సిన లక్షణాలు, వార్త రాసే పద్ధతులు, సంపాదకీయ రచన గురించి వివరంగా రాశారు. అవి నేటికీ విలేకరి శిక్షణకు పాఠ్యగ్రంథాలుగా ఉన్నాయి.

ప్రశ్న: తెలుగు భాషకు ఆయన చేసిన సేవ ఏమిటి?
జవాబు: 2004 నుంచి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ 5 ఏళ్లు తెలుగు భాషకు స్వర్ణయుగం. ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిపాలనలో తెలుగు భాష వాడకాన్ని తప్పనిసరి చేశారు. పత్రాలు, ఉత్తరాలు తెలుగులో ఉండేలా విధానాలు తీసుకొచ్చారు. తెలుగు భాషకు ప్రాచీన భాష గౌరవం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చారు. తెలుగు భాషకు గుర్తింపుగా ప్రత్యేక జెండాను రూపొందించి ఆవిష్కరించారు.



ప్రశ్న: తెలుగుకు ప్రాచీన హోదా రావడంలో ఆయన పాత్ర ఏమిటి?
జవాబు: 100 శాతం కీలక పాత్ర. ఆయన అవిశ్రాంత కృషి వల్లే 2008 సెప్టెంబర్ 30న, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవానికి ఒకరోజు ముందు, కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చింది. "స్వంత భాషకు తిలోదకాలిచ్చి నిజమైన అభివృద్ధిని సాధించలేరన్న" గాంధీజీ మాటలే ఆయనకు స్ఫూర్తి.

ప్రశ్న: ఏ.బి.కె. గారిని స్ఫూర్తిగా తీసుకొని యువ జర్నలిస్టుల పాత్ర ఎలా ఉండాలి?
జవాబు: యువ జర్నలిస్టులు ఏ.బి.కె. గారి నుంచి మూడు ముఖ్యమైన విషయాలు నేర్చుకోవాలి.
మొదటిది: నిబద్ధత. "విలేకరి కలం అమ్ముడుపోకూడదు" అన్నది ఆయన మాట. ఒత్తిళ్లకు లొంగకుండా నిజాన్ని రాయడమే యువత కర్తవ్యం.
రెండవది: భాషాభిమానం. ఆయన తెలుగుకు ప్రాచీన హోదా తెచ్చారు. యువత తమ రచనల్లో స్వచ్ఛమైన తెలుగును, గ్రామీణ పదాలను బతికించాలి.
మూడవది: ప్రజా పక్షం. ఏ.బి.కె. గారు ఎప్పుడూ అణగారిన వర్గాల గొంతుకగా ఉన్నారు. యువ జర్నలిస్టులు కూడా సమస్యలను వెలుగులోకి తెచ్చి, పరిష్కారానికి వేదిక కావాలి. అప్పుడే జర్నలిజానికి అర్థం ఉంటుంది.

ప్రశ్న: నేటి మాధ్యమాల గురించి ఆయన అభిప్రాయం ఏమిటి?
జవాబు: సాంకేతికత మారినా జర్నలిజపు ఆత్మ మారకూడదనేవారు. వేగం ముఖ్యమే కానీ నిజం కంటే ముఖ్యం కాదు అనేవారు. "వార్తకు వాస్తవికతే ప్రాణం" అని చెప్పేవారు.

ప్రశ్న: జర్నలిజం రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లు ఏమిటి?
జవాబు: ఈరోజు జర్నలిజం ముందు పెద్ద సవాళ్లు ఉన్నాయి.
ఒకటి: ఫేక్ న్యూస్. సోషల్ మీడియా వల్ల నిజం, అబద్ధం కలిసిపోతున్నాయి. విలేకరి పాత్ర ఫ్యాక్ట్ చెక్ చేయడానికి మరింత పెరిగింది.
రెండు: వాణిజ్య ఒత్తిళ్లు. టీఆర్పీ, క్లిక్స్ కోసం వార్తలను వక్రీకరించడం. ఏ.బి.కె. గారు చెప్పినట్లు "కలం అమ్ముడుపోవడం" అనే ప్రమాదం పెరిగింది.
మూడు: యువతలో నిబద్ధత తగ్గడం. ఉద్యోగ భద్రత, వేతనాల కొరత వల్ల చాలా మంది విలువలకు రాజీపడుతున్నారు.
ఈ సవాళ్లను దుర్కోవాలంటే ఏ.బి.కె. గారి బాటలో నడవాలి.

ప్రశ్న: ముగింపుగా యువ జర్నలిస్టులకు ఏ.బి.కె. ప్రసాద్ ఎలా స్ఫూర్తి?
జవాబు: ఏ.బి.కె. ప్రసాద్ ఒక వ్యక్తి కాదు, ఒక సిద్ధాంతం. సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఎలాంటి రాజీ లేకుండా 64 ఏళ్లు జర్నలిజానికి సేవ చేశారు. ఆయన జీవితం యువ జర్నలిస్టులకు మూడు సందేశాలు ఇస్తుంది.
1. ధైర్యం: అధికారాన్ని ప్రశ్నించడానికి భయపడొద్దు.
2. నిజాయితీ: వార్తకు విలువ కట్టొద్దు.
3. భాషాభిమానం: మన మాతృభాషను గౌరవించు.
ఆయన 91 ఏళ్ల వయసులోనూ మనకు చెబుతున్న సందేశం ఒకటే – "అక్షరమే ఆయుధం". ఈ ఆయుధాన్ని సమాజ మార్పు కోసం ఉపయోగించినప్పుడే యువ జర్నలిస్టులు నిజమైన ఏ.బి.కె. వారసులు అవుతారు

ప్రశ్న: ప్రస్తుతం ఆయన ఎలా ఉన్నారు?
జవాబు: ప్రస్తుతం 91 ఏళ్ల వయసులో హైదరాబాద్‌లోని ఒక వృద్ధాశ్రమంలో ఉంటున్నారు. వృద్ధాప్యంలో తన వాళ్లకు భారం కాకూడదనే ఆలోచనతో ఆ నిర్ణయం తీసుకున్నారు. ఆయన సతీమణి కొన్నేళ్ల క్రితం మరణించారు. శరీరం వృద్ధాశ్రమంలో ఉన్నా, ఆయన ఆలోచనలు, రచనలు ఈరోజుకీ సజీవంగా ఉన్నాయి.

# ధర్మాన ప్రసాదరావుతో బల్ల గిరిబాబు భేటీ



**పలాస, ఆగస్టు 2 :** వైఎస్ఆర్సిపి సీనియర్ నేత, పలాస–కాశిబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు శనివారం శ్రీకాకుళంలో రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో భేటీ అయ్యారు. శ్రీకాకుళం నగరంలోని ధర్మాన ప్రసాదరావు నివాసంలో ఈ సమావేశం జరిగింది. సుమారు 40 నిమిషాల పాటు ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. శ్రీకాకుళం జిల్లాలోని అభివృద్ధి పనులు, ఉత్తరాంధ్ర ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పురోగతి, స్థానిక ప్రజా సమస్యలపై ప్రధానంగా చర్చించారు. జిల్లాలో రోడ్లు, నీటి సరఫరా, విద్య, వైద్య రంగాల్లో ఉన్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తీరు, గ్రామీణ ప్రాంతాల్లో పథకాల అమలుపై కూడా చర్చ జరిగింది. పలాస–కాశిబుగ్గ ప్రాంతంలోని స్థానిక సమస్యలు, పురపాలక సంఘ పరిధిలోని అభివృద్ధి అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ భేటీలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ వీుజ మారడ భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రోణంకి వెంకటరమణ, అగ్రికల్చర్ బోర్డు మాజీ చైర్మన్ గొర్ల వేణు, వైఎస్ఆర్సిపి నాయకులు వల్లభ వైకుంఠ రావు, పి. ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

